## భారత్‌లో టెస్లా

# పరుగులు ఖాయం

### ముంబైలో తొలి షారూమ్ కోసం ఒప్పందం



ముంబై, యదార్థవాది ప్రతినిధి, మార్చి4: ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది.



2వ పేజీలో...

### వంతారాలో సింహం పిల్లలతో

# మోదీ..

2వ పేజీలో...



### చైనాపై 'డబుల్' ఎఫెక్ట్..

### సుంకాలు పెంచిన

# ట్రంప్

వాషింగ్టన్: సుంకాల విషయంలో చైనాకు గట్టి షాకిచ్చారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటికే ఆ దేశ ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు విధించగా.. తాజాగా దాన్ని 20శాతానికి పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకం చేశారు. ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని అధ్యక్షుడు తెలిపారు. అందుకే, ఆ దేశంపై టారిఫ్‌లను రెట్టింపు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు.. కెనడా , మెక్సికో దిగుమతులపై 25శాతం సుంకాల విషయంలో ఎలాంటి మార్పు లేదని ట్రంప్ వెల్లడించారు.

2వ పేజీలో...

# మామునూరు

## వద్ద తీవ్ర ఉద్రిక్తత



*- భారీగా తరలివచ్చిన రైతులు.. మహిళలతో కలిసి ఆందోళన*

*- భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని డిమాండ్*

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: మామునూరు ఎయిర్‌పోర్టు సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేశారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



రాష్ట్రానికి రావాల్సిన వాటా, నిధుల కేటాయింపులపై విజ్ఞప్తులు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి4: ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండోరోజు కొనసాగింది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్‌కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది.

# రెండురోజులుగా ఢిల్లీలోనే సీఎం



మరోమారు స్పష్టం చేసిన మంత్రి లోకేశ్

## ఈ నెలలోనే

# మెగా డీఎస్సీ విడుదల

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, మార్చి4: ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే భాధ్యత తమదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని, 1.82 లక్షల పోస్టులు గత టీడీపీ హయాంలోనే భర్తీ చేశాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో రెండోరోజు ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీఎస్సీ నోటిఫికేషన్, నిరుద్యోగ భృతిపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానాలు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదు..

2వ పేజీలో...



## ప్రైవేట్ ఆస్పత్రులకు

# అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

### బలవంతంగా మందులు అంటగడుతున్న ఆస్పత్రులు

### రాష్ట్రప్రభుత్వాల తీరుపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, మార్చి4: అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సాహకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.

## పార్టీ మారిన వారితో

## రాజీనామా చేయించండి



### మరోమారు డిమాండ్ చేసిన కెటిఆర్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి4: కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి మళ్లీ ప్రజాతీర్పు కోరాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి ఆయన ఎక్స్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. భారాస నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ పార్టీ రాజీనామాలు చేయించి ప్రజాతీర్పు కోరాలని కేటీఆర్ అన్నారు. లేదంటే ఫిరాయింపుల గురించి, పార్టీ మారిన వెంటనే అనర్హులను చేసేలా రాజ్యాంగ సవరణ చేస్తామన్న ప్రచారాన్ని మానేయడం మంచిదని రాహుల్‌గాంధీకి సూచించారు.

## వరకట్నం వేధింపులకు

## నవవధువు బలి



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి4 : రాయదుర్గంలో అదనపు కట్నం వేధింపులకు బలైపోయింది నవవధువు. భర్త, అత్తింటి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది దేవిక. ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవంతంగా ప్రాణం తీసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.. కానీ, పెళ్లయిన 2నెలలకే వేధించడం మొదలుపెట్టాడు. మొదట.. నువ్వుంటే చాలన్నవాడే.. ఆ తర్వాత కట్నం కావాలంటూ టార్చర్ స్టార్ట్ చేశాడు. దాంతో, కూతురి కోసం.. అల్లుడు అడిగినంత కట్నం ఇచ్చింది తల్లి. ఐదు లక్షల రూపాయల నగదు, 15 తులాల బంగారం ముట్టజెప్పింది..

2వ పేజీలో...



సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉ పండించి రూ.500 సబ్సిడితో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సోమవారం తొలిరోజు కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్. దాదాపు దాదాపు గంట పాటు వీరి సమావేశం కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో పలు నీటి ప్రాజెక్టులపై ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ అనుమతులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంగళవారం కేంద్ర అహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో భేటీ అయిన సీఎం రేవంత్, ఉత్తమ్.. సాయంత్రం ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు రానున్నారు.



మాములూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు అందోళనకు దిగారు. ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ అమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా.. తెలంగాణ రెండవ ఎయిర్‌పోర్టుకు మార్గం సుగమం అయిన నేపథ్యంలో ఇక్కడ భూసేకరణకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం భూసేకరణ సర్వే చేయాలని నిర్ణయించారు అధికారులు. అయితే సర్వేను అడ్డుకునేందుకు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు తరలి వచ్చారు. కాసేపటి క్రితమే ఎయిర్ పోర్ట్ భూసేకరణ సర్వేకోసం హనుమకొండ అర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు అక్కడకు వెళ్లారు. దీంతో అధికారులను రైతులు, మహిళలు నిలదీశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను నిర్వాసితులు అడ్డుకున్నారు. రైతుల అందోళన నేపథ్యంలో కలెక్టర్‌తో వరంగల్ అర్డీవో, తహసీల్దార్ ఫోన్ లో సంప్రదింపులు జరుపారు. ప్రస్తుతం భూసేకరణ సర్వే తాత్కాలికంగా నిలిచిపోయింది.

# వంతారాలో సింహం పిల్లలతో మోదీ..



**ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4 :** గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించిన విషయం తెలిసిందే. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. ఇవాళ జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన స్కాన్‌లు,లు మొదలైన వాటితో కూడిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు, జిరాఫీలకు అహారం అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు

మొదటిపేజీ తరువాయి...





అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

మొదటిపేజీ తరువాయి...

ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ పార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ.. రోగులను బలవంతం చేయకుండా ప్రైవేట్ అసుపత్రులకు స్పష్టమైన అదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అయితే పిటిషనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే పార్మసీలో స్వల్ప ధరకు లభ్యమవుతుంటే.. దానిని తమ పార్మసీలోనే కొనుగోలు చేయాలంటూ ప్రైవేట్ అసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు అదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వాటికి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. క్రమంలో కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధరల నియంత్రణపైనే తాము అధారపడతామని అయా రాష్ట్రాలు స్పష్టం చేశాయి. అత్యవసర మందులు అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలు నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే అసుపత్రిలోనే మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏమి లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది.

# భారత్‌లో టెస్లా పరుగులు ఖాయం

మొదటిపేజీ తరువాయి...



ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు అంటే చదరపు అడుగుకు రూ.900 గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణెళి వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్‌ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్‌ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన (ఇ÷ఎ) మార్కెట్‌లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది.టెస్లా మోడల్స్ భారతదేశంలో ప్రీమియం ఆఫర్‌లుగా ఉండనున్నాయి. ధరలు దాదాపు రూ. 21 లక్షల నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# వరకట్నం వేధింపులకు నవవధువు బలి

మొదటిపేజీ తరువాయి...

ఆ తర్వాత కట్నం కావాలంటూ టార్చర్ స్టార్ట్ చేశాడు. దాంతో, కూతురి కోసం.. అల్లుడు అడిగినంత కట్నం ఇచ్చింది తల్లి. ఐదు లక్షల రూపాయల నగదు, 15 తులాల బంగారం ముట్టజెప్పింది. అయినా, అతని.. కట్నదాహం తీరలేదు. ఇంకా ఇంకా డబ్బు తీసుకురావాలని వేధించాడు. వికారాబాద్ జిల్లా తోర్ మామిడికి చెందిన దేవిక ఎంబీఏ పూర్తిచేసింది. హైదరాబాద్‌లోనే ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. 7 నెలల క్రితం పరిచయమైన మంచిర్యాలకు చెందిన సతీష్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది దేవిక. ఇరు కుటుంబాల అంగీకారంతో గోవాలో గ్రాండ్‌గా మ్యారేజ్ చేసుకున్నారు.. ఆ తర్వాత హైదరాబాద్‌లో అంతే గ్రాండ్‌గా రిసెప్షన్‌ని కూడా సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ తర్వాత రాయదుర్గం పరిధిలో ఓ ఫ్లాట్ తీసుకుని నివాసముంటున్నారు. అయితే, పెళ్లయిన రెండు నెలలకే ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయ్.. గొడవలు మొదలయ్యాయ్. ఈ గొడవలకు అదనపు కట్నమే కారణమంటోంది దేవిక తల్లి రామలక్ష్మి ఆరోపించింది. దేవిక మృతిపై అనుమానాలు ఉన్నాయంటున్నారు కుటుంబ సభ్యులు. అదనపు కట్నం కోసం తన కూతురిని భర్త శరత్ వేధించే వాడని చెబుతోంది. దేవికను కొట్టి చంపేసి.. ఫ్యాన్‌కు ఉరేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని అందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఈ నెలలోనే మెగా డిఎస్సీ విడుదల

మొదటిపేజీ తరువాయి...

ఈ నేపథ్యంలో డీఎస్సీ నోటిఫికేషన్, నిరుద్యోగ భృతిపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానాలు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. 1.82 లక్షల పోస్టులు గత టీడీపీ హయాంలోనే భర్తీ చేశాం. ఎట్టి పరిస్థితుల్లోను మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే భాధ్యత మాది. వాస్తవాలు తెలుసుకుని వైసీపీ సభ్యులు మాట్లాడాలి' అని అన్నారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని త్వరలోనే అమలు చేయనుందని, ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. తల్లికి వందనం పథకానికి బ్జడెట్లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. తల్లికి వందనం పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

# ప్రైవేటు అప్పుల నుండి రైతులకు ఉపశమనం



### -దీర్ఘకాలిక రుణాలకు రైతులు దరఖాస్తు చేసుకోండి

### -రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు

**సిద్ధిపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4 :** రైతులను ప్రైవేటు అప్పుల ఊబి నుండి బయటపడేసేందుకు రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకర్లకు మార్గదర్శకాలు జారీ చేసిందని రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో రైతు రక్షణ సమితి నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. పంట రుణాలకు అదనంగా మొదటి ప్రాధాన్యతతో దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలను మంజూరు చేయాలని రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా అన్ని బ్యాంకులకు అదేశాలు ఇచ్చిందన్నారు. అలాగే రాష్ట్ర హైకోర్టు రిజర్వ్ బ్యాంక్ ఇచ్చిన అదేశాలను అమలు చేయాలని మార్గదర్శకాలు ఇచ్చినందున సిద్దిపేట కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో బ్యాంకర్లతో, రైతు సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారని తెలిపారు. దీని ప్రకారం రైతులు దీర్ఘకాలిక వ్యవసాయ రుణాల కోసం వారి సంబంధిత బ్యాంకులలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు రామలింగారెడ్డి, నాయకులు రాజేశం శ్రీనివాస్ మల్లికార్జున్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి వెంకటరెడ్డి భూపతిరెడ్డి లక్ష్మయ్య సంతోష్ రెడ్డి అంజిరెడ్డి రాజిరెడ్డి లింగారెడ్డి ప్రతాప్ రెడ్డి మోహన్ రెడ్డి మాధవరెడ్డి దేవయ్య బాల నర్సు పలువురు పాల్గొన్నారు.

పెట్టారు. బెంగాల్లో మరోమారు తమవంతుగా ప్రయత్నాలు చేపట్టారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బిజెపికి అత్యంత ముఖ్యం. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఎత్తుల ముందు కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేక పోతోంది. అంబేడ్కర్, రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ ఎంత రచ్చ చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అలాగే బిజెపి ఎత్తులన్నీ కాంగ్రెస్‌ను పెద్ద దెబ్బకొట్టేలా ఉంటాయి. ఇవేవీ పెద్దగా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. బీజేపీ కూటమి వరుస విజయాలు బిజెపిని తిన్నగా కూర్చోనివ్వడం లేదు. అందుకే దక్షిణాదిలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. తమిళనాడు, కేరళలో త్వరలో ఎన్నికలు రానున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే బీజేపీతో చేతులు కలిపేందుకు ఆయా రాష్ట్రాల్లో చిన్నాచితక పార్టీలు క్యూ కడుతున్నాయి. ఢిల్లీ విజయం బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలకు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో మున్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేకపోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో ఉంది. అందుకే తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. అందుకే టిడిపితో కలిసి అధికారం పంచుకుంది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు దక్షిణాదిలో బిజెపికి తురుపు ముక్క కానున్నారు. ఆయన సనాతన ధర్మం పేరుతో చేస్తున్న యాత్రలకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్రనాయకత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. ఇలా ప్రతి అంశంపై చర్చించిన బీజేపీ పెద్దలు మార్గనిర్దేశనం చేయబోతున్నట్లు సమాచారం. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసి చూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు బిజెపి అధ్యక్షపదవికి ఎన్నిక జరగాల్సి ఉంది. బలమైన నేతకోసం గాలిస్తున్నారు. పార్టీని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకుని వెళ్లగలిగే నేతకావాలి. దక్షిణాదికి చెందిన నేతల్లో ఒకరిని కూడా పరిశీంచే అవకాశం ఉంది. నిజానికి వెంకయ్యనాయుడు లాంటివారు పార్టీలో ఉండివుంటే అధ్యక్షపదవికి అవకాశం ఉండేది. దక్షిణాదిలో అలాంటి నేతలు లేరనే చెప్పాలి. తెలంగాణలో కూడా సమర్థుడైన, బలమైననేతను పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి ఉంది. నిజానికి బిజెపి ఇప్పుడు మైనార్టీలో ఉంది. ముందుగా మెజార్టీ సాధించే ప్రయత్నాలు చేయడానికి మోడీద్వయం ఆలోచనచేస్తూ ఉంటుంది. ఎన్‌డిఎగా ఉన్నప్పటికీ సొంత బలం కోసమే బిజెపి ప్రయత్నాలు చేస్తుంది. అది కూడా ఈ యేడు మొదలు పెట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీని బలోపేతం చేయడం, అన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించు కోవడమే బిజెపి ముందున్న ప్రధాన లక్ష్యంగా చూడాలి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్, టీఎంసీ,డీఎంకే,ఎన్సీపీ, శివసేన ,ఎస్పీ, ఆర్జేడీ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నాయి. హిందీ వ్యతిరేకతతో తమిళనాడు సిఎం స్టాలిన్ తన స్థానం పదిలం చేసుకునే పనిలో ఉన్నారు. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని చూస్తున్నా.. ఎవరికి కాలం కలసి రావడం లేదు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి. అయతే అది సాధ్యం కాదని ఇప్పటికే తేలింది.







సిద్ధిపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: జిల్లాలోని కొమురవెల్లి మల్లన్న, కొండపోచామ్మ దేవాలయాలను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ వారి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుటుంబ సమేతంగా దర్శనానికి రాగా జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, కమిషనర్ అఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ, గజ్వేల్ అర్డిఓ చంద్రకళ వేరువేరుగా పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అలాగే ప్రభుత్వ లాంఛనాల ప్రకారం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. తదుపరి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకుని పట్నం వేసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం జగదేవ్పూర్ మండలంలోని కొండపోచమ్మ అలయాన్ని చేరి కొండపోచమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలు గవర్నర్ బండారు దత్తాత్రేయ ను ఘనంగా సన్మానించారు

# విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి

## –జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఐలాపురంలోని చివ్వేంల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల, పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ వంట గదిని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ని పరిశీలించి మెను ప్రకారం విద్యార్థినిలకు భోజనం వడ్డించాలని సిబ్బంది కి సూచించారు. స్టాఫ్ హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ఇంటర్మీడేయట్ విద్యార్థినిలతో మాట్లాడుతూ బుధవారం నుండి జరగబోయే వార్షిక పరీక్షలలో భయపడకుండా బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని అకాక్షించారు. మెను ప్రకారం భోజనం వడ్డీస్తున్నారా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అలాగే ఉపాధ్యాయురాలు కూడా విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అలాగే చదువులో వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని ప్రోత్సహించి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ దుర్గాభవాని, వైస్ ప్రిన్సిపాల్స్ షభానా, కావ్య, వార్డెన్ లలిత, ఉపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్స్



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: సువెన్ కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా పేదవిద్యార్థులను ప్రోత్సహించేందుకు సువెన్ ఫార్మసీ సూర్యాపేట సహకారంతో అక్షర ఫౌండేషన్ సూర్యాపేట అధ్వర్యంలో పేద మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు బుధవారం సూపరిండెంట్ అఫ్ పోలీస్ సమావేశ మందిరంలో అందజేస్తున్నామని అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం కొన్ని సంవత్సరాలుగా స్కాలర్షిప్లు సువెన్ ఫార్మసీ కంపెనీ అందజేస్తున్నదని, ఈ సంవత్సరం కూడా 420 మంది పేద విద్యార్థులకు అందజేస్తున్నామని, విద్యార్థులు, పాఠశాలల ప్రిన్సిపాల్స్ నేరుగా వచ్చి అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, ఎ ఎస్పీ నాగేశ్వరావు, సువెన్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అపరేషన్స్ యం రమేష్ బాబు విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాస్, సుభాష్ చంద్రబోస్, బత్తుల ఉపేందర్, షేక్ నజీర్ భాష, పాల్వాయి వెంకన్న మొదలగువారు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: పెద్దపల్లి జిల్లాలో నేటి నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన తెలిపారు. జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, నిర్వహించ నున్నట్లు, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మంది,లో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన పత్రిక ప్రకటనలో తెలిపారు.

# అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు

## స్థలాలు కేటాయించాలంటూ ఛైర్మన్ లేఖలు

తిరుమల, యదార్థవాది ప్రతినిధి, మార్చి4: దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. సమాజ అభివృద్ధికి దోహదపడతాయి. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. అధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలి. కోట్లాది మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారు. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని లేఖలో పేర్కొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి




పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: గర్భధారణ పూర్వ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం అమలు తీరు పర్యవేక్షణలో భాగంగా రాష్ట్రమంతటా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా మంగళవారం జిల్లాలో ప్రత్యేక బృందాల తో తనిఖీ చేయడం జరిగింది ప్రత్యేక బృందాల తో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి , డా . జి . అన్నా ప్రసన్న కుమారి, కుటుంబ సంక్షేమ ప్రజారోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం నుండి వచ్చిన రాష్ట్ర పరిశీలకురాలు కూడా పాల్గొన్నారు. నేడు గోదావరిఖనిలోని లోటస్ స్కానింగ్ సెంటర్, విజయ ఫెర్టిలిటీ సెంటర్ లను తనిఖీ చేసారు. వీటి నిర్వహణ సక్రమంగా ఉందని అన్నారు. తర్వాత ధర్మారంలోని శ్రీ సూర్య అదిత్య నర్సింగ్ హెూమ్ లో గల స్కానింగ్ కేంద్రం ను తనిఖీ నిర్వహించారు. ఈ అసుపత్రిలో రికార్డు ల నిర్వహణ సక్రమంగా లేదని అగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా . జి . అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ ల, మెడికల్ టెర్మినేషన్ అఫ్ ప్రెగ్నెన్సీ(ఎం. టి . పి.) చేసే అసుపత్రుల నిర్వాహకులు లింగ నిర్ధారణ చేసిన , చట్ట విరుద్ధ గర్భ స్రావాలు చేసిన యెడల కఠిన చర్యలు అనగా జరిమానా విధించడమే కాకుండా క్రిమినల్ కేసులు కూడా పెడతామన్నారు. ఈ కార్యక్రమం లో ప్రొగ్రమ్ అధికారులు డా . శ్రీరాములు , డా . వాణి శ్రీ , డేటా ఎంట్రీ అపరేటర్ సదానందం పాల్గొన్నారు.

# మల్కపేట రిజర్వాయర్ కు నీటి విడుదల

వేములవాడ, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ కృషితో మిడ్ మానేర్ నుంచి కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ కు మొదలైన నీటి పంపింగ్ **హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు..** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని మిడ్ మానేరు ప్రాజెక్ట్ నుండి కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ కు అధికారులు నీటిని విడుదల చేశారు. రైతులకు నీటి విడుదల కోసం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ , సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రత్యేక చొరవతో రైతులకు సాగునీటిని రైతులకు విడుదల చేయడం జరిగింది..కాగ మల్కపేట రిజర్వాయర్ కి నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షణ వ్యక్తం చేస్తున్నారు.





ఇవ్వని అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత పత్రాలను మార్చి 6 లోపల సమీకృత జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 232 లో ఉన్న జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు తో పాటు తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డ్ లేదా గ్రామీణ ప్రాంతంలో 1,50,000, పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు పెంచకుండా వార్షికాదాయ ధ్రువీకరణ పత్రం, వయసు రుజువుగా అధార్ కార్డు/ఓటర్ ఐడీ కార్డు,తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కచ్చితంగా టైలరింగ్ కోర్స్ నేర్చుకుని టైలరింగ్ సర్టిఫికెట్ , 5వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ జతచేస్తూ దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇవ్వబడుతుందని, మహిళలు తమ దరఖాస్తు హార్డ్ కాపీలను మార్చి 6 లోగా సమర్పించాలని నిరుద్యోగ నిరుపేద మహిళలు విడాకులు తీసుకున్న మహిళలు వితంతువులు అనాధ మరియు ఒంటరి మహిళలకు ప్రాధాన్య ఇవ్వ పడుతుందని జిల్లా ఇంఛార్జి మైనార్టీ సంక్షేమ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మొదటి దశలో బేస్మెంట్ లేవల్ లో 1 లక్ష రూపాయలు గోడల నిర్మాణం దశలో 1 లక్ష రూపాయలు, స్లాబ్ దశలో 2 లక్షల రూపాయలు, మిగతావి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని కలర్ వేసిన తరువాత 1 లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి కేటాయించబడుతుందని అన్నారు. గృహ నిర్మాణ మేస్త్రీలు కార్మికులు అందించాలని తెలిపారు. గృహ నిర్మాణ ఇందిరమ్మ యాప్ లో పొందుపరిచే విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట డిపిఓ మధన్ మోహన్, డి ఈ హౌసింగ్ ప్రసాద్, ఎమ్మార్వో , ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సిద్దిపేట జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు అత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని అకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# మల్కపేట రిజర్వాయర్, పంప్ హౌస్, కంట్రోల్ రూం తనిఖీ

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వేములవాడ, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: మిడ్ మానేర్ నుంచి మల్కపేట రిజర్వాయర్ లోకి నీటి విడుదలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్, గేట్స్, అండర్ టన్నెల్, పంప్ హౌస్, మోటార్లు, కంట్రోల్ రూం, విద్యుత్ సరఫరా వ్యవస్థలను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. మల్కపేట రిజర్వాయర్ లో ప్రస్తుతం నీటి నిల్వ ఎంత ఉంది అని జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి ని అరా తీయగా, మంగళవారం 0.75 టీ ఎం సీ ల నీరు ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బోయినపల్లి మండలంలోని మిడ్ మానేర్ నుంచి ఈ రోజు 0.5 టీఎంసీల నీటి విడుదలకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ నీరు మల్కపేట రిజర్వాయర్ కు చేరుకోగానే.. దీని పరిధిలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని మైసమ్మ చెరువు, సింగసముద్రం చెరువుకు నీటిని తరలిస్తామని వివరించారు. ప్రాజెక్ట్ పరిధిలో పంటలు వేసిన రైతులు సాగు నీరు విషయమై ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రాజెక్ట్ లో నీటి నిలువలు ఉన్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు సైతం నిత్యం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఈఈ కిషోర్, డీఈఈలు సత్యనారాయణ, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఆర్‌సీటీసీ, ఐఆర్‌ఎఫ్‌సీలకు నవరత్న హెూదా




న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: ప్రభుత్వరంగ సంస్థలైన ఐఆర్‌సీటీసీ, ఐఆర్‌ఎఫ్‌సీలకు నవరత్న హెూదాను కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీంతో నవరత్న హెూదా కలిగిన సంస్థల సంఖ్య 26కి చేరుకున్నాయి. ఆయా సంస్థల ఆర్థిక స్థితిగతులు, అదాయ-లాభాల అర్జన అధారంగా కేంద్రం నవరత్న హెూదాను ఇస్తున్నది. దీంట్లోభాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను ఐఆర్‌సీటీసీ రూ.4,270 కోట్ల వార్షిక ఆదాయాన్ని, ఐఆర్‌ఎఫ్‌సీ రూ.26, 644 కోట్ల అదాయాన్ని గడించాయి. ఈ రెండు సంస్థలకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ శుభాకాంక్షలు తెలియచేశారు. నవరత్న హెూదా కలిగిన పీఎస్‌యూలు పెట్టుబడులు, నిర్వహణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. కంపెనీ నికర విలువలో 15 శాతం లేదా రూ.1,000 కోట్ల వరకు పెట్టుబడి ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉండదు.

# గ్రామాల్లో నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలి

## -డివిజనల్ పంచాయతీ అధికారి మంథని సతీష్ కుమార్




మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: గ్రామాల్లో నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కే నతీష్ కుమార్ గ్రామ కార్యదర్శులకు ఆదేశించారు.మంగళవారం మంథని మండలం సిరిపురం గ్రామంలో మంథని డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్ అకస్మికంగా పర్యటించారు. గ్రామంలో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. జరిగినది. ఎస్ డబ్ల్యూ ఎం షెడ్ లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతా యందు జమ చేయాలన్నారు. ఇంటి పన్నులు వసూలు వంద శాతం పూర్తిచేసినందున పంచాయతీ కార్యదర్శి నరేష్ ను అభినందించారు. మొదటి ప్రాధాన్యతగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులను ఇంటికి వెళ్లి సంప్రదించి రెగ్యులర్ చేసుకునేటట్లు అవగాహనా కలిపించేలా చేయాలనీ ఆదేశించారు. గండు రాజేందర్ అనే ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారునితో అయన స్వయంగా ఫోన్లో సంప్రదించి ఎల్ఆర్ఎస్ ప్రాముఖ్యతను వివరించారు,గ్రామ పంచాయతీ లో నిరంతర పరిశుద్ధ కార్యక్రమల నిర్వహణ, గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని ఆదేశించినారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని సూచించారు.తన ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినచో తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మున్సిపల్ కార్మికులకు వెయ్యి రూపాయలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

## -సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్



మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం పెంచి 9 నెలలు గడుస్తున్నా జిల్లాలో అన్ని మున్సిపాలిటీలో వేయి రూపాయల వేతనం అమలు చేస్తున్నా మంథని మున్సిపాలిటీలో కార్మికులకు పెరిగిన వెయ్యి రూపాయల వేతనం ఇవ్వకపోవడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ అన్నారు. మంగళవారం మంథని మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులకు సబ్బులు నూనెలు చెప్పులు బట్టల కూలి డబ్బులు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు.అలాగే ఎన్ ఎం ఆర్ కార్మికులను కాంటాక్ట్ పద్ధతిన తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని కార్మికులకు పెరిగిన తొమ్మిది నెలల వెయ్యి రూపాయల వేతనాన్ని వెంటనే అమలు చేసి ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చిప్పకుర్తి చందు సింగారపు గట్టయ్య ఎడ్లపల్లి రాజయ్య మల్లేష్ భాగ్య సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో ఫెయిల్ అవుతుందని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

మంచిర్యాల, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం షెట్ పల్లి గ్రామానికి చెందిన హాసిని (18) చెన్నూరులోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదివేది, చదువు ఇష్టం లేక ఇంటికి రావడంతో విద్యార్థిని తండ్రి అమెను బలవంతంగా మంచిర్యాలలోని ప్రైవేట్ కళాశాలలో చేర్పించాడు. అయితే ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతుండడంతో, ఫెయిల్ అవుతానని భయపడ్డ విద్యార్థిని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

# రాజీమార్గమే రాచమార్గము




మెదక్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 4: మెదక్ జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ తెలిపారు. మంగళవారం మెదక్ కోర్టు అవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజీమార్గమే రాచమార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశవ్యాప్తంగా ఈనెల 08జాతీయ లోక్ అదాలత్ నిర్వహిం చబడుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఆదేశాల మేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేది నుంచే లోక్ అదాలత్ బెంచీలను అయా న్యాయస్థానాలలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.. వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు, చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహృద్భావ మార్గం అని అన్నారు. అంతేకాకుం డా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరిం చుకోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతా లు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉం డదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్లో వేగంగా కేసులు పరిష్కారం అవటమే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు. కక్షిదారులు న్యాయస్థానానికి కట్టిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చు అని వివరించారు.. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కక్షిదారులకు న్యాయసమ్మతమైన కక్షిదారుల సమ్మతమైన నిబంధనలతో అవార్డు ఇస్తారన్నారు. దీని మీద అప్పీలుకి వీలులేకపోవటం వల్ల ఇదే చివరి తీర్పు అవుతుందని చెప్పారు. కావున మెదక్ జిల్లా కక్షిదారులు అందరూ కూడా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని, ప్రజలందరూ ఒక సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జీవించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోరుతుందని ఆయన పత్రిక ప్రకటనలో వివరించారు.

# ఇంటర్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి4: ఇంటర్మీడియట్ పరీక్షలు నేటినుంచి(బుధవారం) ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు మాజీ మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు హాజరువుతున్న విద్యార్థులు అత్మసైర్థ్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఎటువంటి టెన్షన్‌కు లోనుకాకుండా అధికారులు నిర్దేశించిన సమయానికి అర్ధగంట ముందుగానే పరీక్షా హాల్‌కు చేరుకోవాలని అయన సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన ఏర్పాటు చేయాలని అయన కోరారు. ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా ఉంటూ మీ వంతు కృషి చేయండి అని కేటీఆర్ సూచించారు. మీ కష్టానికి తప్పకుండా అద్భుతమైన ఫలితాలు వస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇంటర్ వార్షిక పరీక్షలకు ఉదయం 8:45 గంటలలోపు వస్తేనే అనుమతిస్తామన్న నిబంధన పెట్టినా.. 9:05 గంటల వరకు వచ్చిన విద్యార్థులను సైతం పరీక్షకు అనుమతించనున్నట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ఈ సారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతిస్తామని పేర్కొన్నారు. అయితే ఉదయం 8:45 గంటల వరకు వచ్చిన వారిని మాత్రమే అనుమతిస్తామని హాల్‌టికెట్లపై ముద్రించిన మాట వాస్తవమేనని, విద్యార్థులు త్వరగా పరీక్షాకేంద్రాలకు వస్తే టెన్షన్‌కు గురవకుండా పరీక్షరాస్తారన్న అలోచనతో అలా ముద్రించామని తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తాండూర్, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు మంచిర్యాల మైనింగ్ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు టేకులపల్లి నుంచి అచ్చులాపూర్ అక్రమంగా ఇసుకను తీసుకోవస్తుండగా సమాచారం అందడంతో పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్ ను విచారణ నిమిత్తం రెవెన్యూ శాఖ వారికి అప్ప చెప్పడం జరిగిందని అయన తెలిపారు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే ఉపేక్షించేది లేదని ఎంతటి వారి పైన శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని గాని ఇసుకను గాని తరలిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని వారి వివరాలను గొప్పగా ఉంచడం జరుగుతుందని అయన తెలిపారు.

# 15 కిలోల బంగారం తరలింపు

## డిఆర్ఐ అధికారులకు పట్టుబడిన కన్నడ నటి

బెంగళూరు, యదార్థవాది ప్రతినిధి, మార్చి4: బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చారనే కారణంతో కన్నడ నటి రాన్యా రావ్ అరెస్టు అయ్యారు. దుబాయ్ నుంచి ఆమె తీసుకొచ్చిన దాదాపు 15 కేజీల బంగారాన్ని బెంగళూరు విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాన్యా ఇటీవల తరచూ దుబాయ్ వెళ్లి వస్తుండడంతో ఆమెపై నిఘా పెట్టారు. గత 15 రోజుల్లో 4 సార్లు దుబాయ్ వెళ్లొచ్చిన రాన్యా.. ఎలాంటి అనుమానం రాకుండా.. గోల్డ్ బిస్కెట్లను దుస్తుల్లో దాచి, తీసుకొచ్చేవారని డీఆర్ఐ అధికారులు తెలిపారు. ప్రణాళిక ప్రకారం తాజాగా అమెను అరెస్ట్ చేశారు. కర్ణాటకకు చెందిన ఓ పోలీసు అధికారికి రాన్యా బంధువని సమాచారం. డీఆర్ఐ అధికారులు ప్రశ్నించగా.. తాను డీజీపీ కుమార్తెనని చెప్పి.. ఇంటి వద్ద డ్రాప్ చేసేందుకుగానూ ఆమె పోలీసులకు కాల్ చేసినట్టు తెలిసింది. అసలు పోలీసు అధికారులతో రాన్యాకు సంబంధమేంటి? ఆ స్మగ్లింగ్‌లో వారి ప్రమేయం ఏమైనా ఉందా? అన్న కోణంలో డీఆర్ఐ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. కిచ్చా సుదీప్ హీరోగా నటించిన 'మాణిక్య' చిత్రంతో తెరంగేట్రం చేశారు రాన్యా రావ్. ఆ తర్వాత 'వాఘా', 'పటాకీ' సినిమాల్లో నటించారు.

జాతీయ పార్టీల నుండి ప్రాంతీయ పార్టీల వరకు ఎవరు దీనికి అతీతులు కాదు. అయితే ఈ విషయంలో వైసిపి పూర్తిగా వెనకబడిందనే చెప్పాలి. వైసిపి మద్దతుదారుడుగా ఉన్న పోసాని కృష్ణ మురళి అరెస్టు అయితే కనీసం ఒక్కరంటే ఒక్కరు కూడా టాలీవుడ్ నుంచి స్పందించలేదు. నిన్న మొన్నటి వరకు అధికారం లో పార్టీకి ఇలాంటి దుస్థితి ఏర్పడడం వెనక స్వయంకృతాపరాధాలే ఉన్న ఎక్కువ ఉన్నాయనే చర్చ నడుస్తుంది. ముఖ్యంగా టాలీవుడ్ కోణం లో వైసిపి ఒంటరి అయిపోయిందన్న వాదన బలపడుతోంది స్వయంగా సినిమా నుండి వచ్చిన ఎన్టీఆర్ పెట్టిన పార్టీ కావడం టాలీవుడ్ తో అద్యంతం మంచి రిలేషన్ మెయింటైన్ చేయడం టిడిపికి స్వతహాగా కలిసివచ్చే బలాలు. సామాజిక వర్గం పరంగా టిడిపి అప్రోచ్ పరంగా టాలీవుడ్ లో టిడిపి కి సానుభూతిపరులు చాలామంది ఉన్నారు. ఎంత ఎలా అంటే 2019 ఎన్నికల తర్వాత పూర్తిగా కుదలైపోయింది టిడిపి అనే ప్రచారం జరుగుతున్న సమయంలోనూ కొంతమంది టాలీవుడ్ పెద్దలు స్టార్లు టిడిపి వెంటే ఉన్నారు. అశ్విని దత్ మురళీమోహన్ లాంటి బడా ప్రొడ్యూసర్లు స్వయంగా టిడిపి పార్టీ సభ్యులు. రాఘవేంద్రరావు, బోయపాటి లాంటి వాళ్ళు అయితే టిడిపి కోసం పని చేసిన చరిత్ర కలిగిన వాళ్లు. జగన్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు చాలామంది అయనకు మద్దతుగా మాట్లాడిన వాళ్లే ఉన్నారు. ఎన్టీఆర్ తనయుడు టాలీవుడ్ టాప్ స్టార్ లలో ఒకరైన నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం టిడిపి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు టాలీవుడ్ లో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న మెగా ఫ్యామిలీ నుండి పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. చిరంజీవి మొదలుకొని మొత్తం మెగా ఫ్యామిలీ లో హీరోలు అందరూ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కు నైతిక మద్దతు ఇస్తున్నారు. పవన్ పిలిస్తే జనసేన వైపు రావడానికి టాలీవుడ్ లో కొంతమంది రెడీగా ఉన్నట్టు ఇంటర్వ్యూలో చెబుతూ ఉంటారు. టాలీవుడ్ నిర్మాత పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు ప్రస్తుతం జనసేనలో చాలా యాక్టివ్ గా ఉ

బిజెపిలోనూ సినిమా స్టార్లు బాగానే ఉన్నారు. అయితే ఈ సంఖ్య నార్తులో ఎక్కువ. తెలుగు రాజకీయాల్లోనూ గతంలో కోట శ్రీనివాసరావు లాంటివాళ్లు బిజెపి తరఫున ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. ప్రస్తుత ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధ్రీశ్వరి సైతం సినీ కుటుంబం నుంచి వచ్చినవారే. డైరెక్ట్ గా బీజేపీలో చేరకపోయినా సైదాంతిక పరంగా అ పార్టీకి మద్దతు ఇచ్చే సినీ ప్రముఖులు సినీ రంగంలో బాగానే ఉన్నారు. మొదటినుంచి వైసిపి సినీ ప్రముఖులనాకట్టుకోవడంలో విఫలం అవుతూనే వచ్చింది. రాజశేఖర్ జీవిత లాంటి వాళ్ళు మొదట్లో వైసీపీలో చేరినా చాలా తొందరగానే బయటికి వచ్చేసారు. అక్కడి వ్యవహారాలు తమకు సూట్ కావని బహిరంగంగానే ప్రకటన ఇచ్చారు. 2019 ఎన్నికల్లో మద్దతు ఇచ్చిన మంచు మోహన్ బాబు కూడా కొద్ది కాలానికి దూరం అయిపోయారు. ఇక సినిమా ఇండస్ట్రీ పై జగన్ ప్రభుత్వం అధికారం చెలాయించాలని చూసిందనే విమర్శలు టాలీవుడ్ నుంచి వినబడతాయి. చిరంజీవి, ప్రభాస్, మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లను తన ఇంటి ముందు నడిపించి అవమానించారని ఒక వర్గం ఆరోపిస్తూ ఉంటుంది. సినీ నటుడు పృథ్వీ కి ఎస్వీబీసీ చైర్మన్గా పదవి ఇచ్చినా ఆయన ఆరోపణలు ఎదుర్కొని బయటకు వచ్చేసారు. తనపై వైసీపీలో కుట్ర జరిగిందనేది ఆయన వెర్షన్. ప్రస్తుతం జనసేనలో ఆయన కొనసాగుతున్నారు. ఎన్నికల ముందు వైసీపీలో చేరిన అలీ 2024 ఫలితాలు తర్వాత జగన్ కి బై బై చెప్పేశారు. పార్టీలో చేరకపోయినా మద్దతు దారుడు గా కొనసాగిన పోసాని కూడా ప్రత్యక్ష రాజకీయాల నుండి తప్పుకుంటున్నట్టు ఎన్నికల తర్వాత ప్రకటించారు. అప్పట్లో పవన్ కళ్యాణ్ చంద్రబాబు లోకేషన్ లపై తీవ్రమైన పదజాలంతో ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు ఆయన అరెస్టు అయ్యేలా చేశాయి. కానీ విచిత్రంగా టాలీవుడ్ నుంచి ఆయనకు మద్దతుగా ఒక్కరంటే ఒక్కరు కూడా బయటకు వచ్చి మాట్లాడింది లేదు. పోసాని మాట ఎలా ఉ న్నా అసలు వైసీపీ పార్టీనే టాలీవుడ్ నుంచి మద్దతు కోల్పోయిందనేది



విశ్లేషకులు చెబుతున్న మాట. జగన్ ఫోటో తోటే ఎన్నికల్లో గెలుస్తాం తప్ప వేరే ఎట్రాక్షన్ స్టార్ పవర్ అవసరం లేదంటూ గతంలో వైసీపీ కీలక నేతలు చేసిన వ్యాఖ్యలు అ పార్టీని టాలీవుడ్కు దూరం చేశాయని సినీ రంగ ప్రముఖులు చెబుతూ ఉంటారు. ప్రస్తుతం యాంకర్ శ్యామల లాంటి ఒకరిద్దరు మాత్రం వైసీపీతో ఉన్నా ముందు వరుసలో ఉండే స్టార్లెవరూ వైసిపి లో లేరు. నందమూరి, మెగా ఫ్యామిలీ లకు సొంత పార్టీలు ఉన్నాయనుకున్నా ప్రభాస్ మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లైతే రాజకీయాల వాసనే దగ్గరకు రానివ్వరు. స్టార్ల విషయం పక్కన పెట్టి ఇతర ప్రముఖులు వైసిపి వైపు రావడానికి అక్కడి ఉ న్న పరిస్థితులు అడ్డుపడుతున్నాయి అన్నది అంతర్గత సమాచారం. సినిమా వాళ్ళతో కలిసి ముందుకు వెళ్లడానికి అనువుగా ఉండాల్సిన సమన్వయం వైసీపీలో లేదనేది ఎక్కువగా వినబడుతున్న మాట. మరి వైసీపీ పెద్దలు ఈ విషయాన్ని పట్టించుకుంటారు లేదో చూడాలి.

ప్రగతిని అంకెలు, రుజువులతో సహా వివరించారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని రవిబాబు అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు, కూటమి నేతలు కలిసి రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్‌తోపాటు అనేక హామీలు గుప్పించారు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబు ఎప్పటిలాగే తన మేనిఫెస్టోను ఏ చెత్తబుట్టలో వేశారో ప్రజలు గమనిస్తున్నారు. విశాల తీర ప్రాంతాన్ని వినియోగించుకుని ఏడు పోర్టులు నిర్మించి రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేయడం విధ్వంసమా? ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు విప్లవాత్మక చర్యలు తీసుకోవడమే విధ్వంసమా? ఇక కనీవినీ ఎరుగని రీతిలో ఏకంగా రూ.32వివేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాథమిక విద్యలో మౌలిక వసతులు కల్పించడం విధ్వంసమా? నవరత్నాల ద్వారా డీబీటీ పద్ధతిలో రూ.2.70 లక్షల కోట్లకు పైగా ప్రజల ఖాతాలకు నేరుగా జమ చేయడం విధ్వంసమా? ఆర్బీకేల ద్వారా రైతులకు విత్తనం నుంచి ధాన్యం సేకరణ వరకు సేవలు అందించడం విధ్వంసమా? ఏకంగా 31 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలిచ్చి, ఇళ్లు నిర్మాణం చేపట్టడం విధ్వంసమా? 2.36 లక్షల మంది వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే అందించడం విధ్వంసమా?.. లేక ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బ్జడెట్‌లో కోతవిలు పెట్టిన చంద్రబాబు విధ్వంవిసవికారుడా? ఎవవిరు విధ్వంసకారుడు? ఎవరు విధ్వంసం సృష్టిస్తున్నారో అనేది ప్రజలు ఇప్పటికే గుర్తించారు. టీడీపీ విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు వైఎస్ జగన్ ఆర్థిక అరాచకాన్ని సృష్టిస్తే.. అందులోంచి బయవటకు రావడానికి చంద్రబాబు అధ్యక్షతన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర వ్యవస్థను గాడిలో పెట్టేలా రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ పెట్టారన్నారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని విధ్వంసం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ అరాచకాలను సరిదిద్దడానికి చంద్రబాబు సమీక్షలు పెడితే ఐదేసి గంటలు పడుతోందన్నారు.

## విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదు

అమరావతి, యదార్ధవాది ప్రతినిధి, మార్చి4:కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు పాపం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే అని, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్నారు. విద్యుత్ ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేసి, వాళ్లే ప్రశ్నలు అడగడం ఒక వింత పరిస్థితి అని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.విద్యుత్ ఛార్జీల పెంపు అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు కొనసాగాయి. సభ్యుల ప్రశ్నలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి సమాధానం ఇచ్చారు. ఈ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోదు. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంది. గత కౌన్సిల్ సమావేశాల నుంచి పదే పదే సత్యదూరమైన ప్రచారం చేస్తున్నారు. వారు పెంచిన విద్యుత్ చార్జీలకు వారే ధర్నాలకు పిలుపునిస్తున్నారు, వాళ్లే ప్రశ్నలు వేస్తున్నారు. వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. 2023-24 లోనే 15 వేల కోట్ల భారాలు వేశారు. రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడిదారులను తరిమికొట్టారు. కృష్ణపట్నం, వీటీపీఎస్ ఎ÷-లాంట్లను గత టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయాలని చూస్తే.. ఆ తర్వాత వచ్చిన వైసీపీ షట్ డౌన్ చేసింది. విద్యుత్ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘటన వైసీపీది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సొంతగా తయారీపై దృష్టి పెట్టింది. రైతులకు పగటి పూట కరెంట్ ఇచ్చేందుకే కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదు, పెంచదు' అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

## ఇసుక రవాణాను అడ్డుకుంటున్నారు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ప్రతినిధి, మార్చ్ 04: నిర్మాణ రంగంలో ఉపయోగపడే ఇసుకను నిర్మాణదారులకు సరఫరా చేస్తుంటే తమ వ్యాపారం పట్ల పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇసుక వ్యాపారస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నాడు కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇసుక వ్యాపారం చేస్తున్నామని, ఇప్పుడు పోలీసులు తాము ఇసుక సరఫరా చేస్తున్న వాహనాలను సీజ్ చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఇదేమిటి అనే ప్రశ్నిస్తే పైనుండి ఆదేశాలు ఉన్నాయని సమాధానం ఇస్తున్నారని వాపోయారు. తెలంగాణ ప్రభుత్వానికి ఇసుక సరఫరా కోసం డీడీ చెల్లించి పెద్ద లారీలల్లో తెచ్చిన ఇసుకను డంపు చేసి లారీ వెళ్లలేని కాలనీలు, ఇండ్ల నిర్మాణాల వద్దకు ఆటోలలలో, టిప్పర్లలో ఇసుకను సరఫరా చేస్తుంటే ఇప్పుడు వాటిని కూడా ఎమ్మార్వో, పోలీసులు సీజ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యేకు తెలియజేశారు.

# తల్లికి వందనం పథకంలో వడపోత

నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: అంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ లో అయితే నిధులు కేటాయించారు. అయితే ఈ పథకాలకు సంబంధించి నిధులు సరిపోతాయా? లేవా? అన్నదానిపై చర్చ జరుగుతుంది. ఈ ఏడాది రెండు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని ప్రకటించడంతో బడ్జెట్ లో ఎంత మేరకు నిధులు కేటాయిస్తారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే రెండు పథకాలకు అరకొరగా నిధులు కేటాయించారని, ఇది దేనికి సంకేతమని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలను ఈ ఏడాది అమలు చేస్తామని ప్రకటించింది. అన్నదాత సుఖీభవ పథకానికి 6,300 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ పథకం అమలు చేయాలంటే దాదాపు పదివేల కోట్ల రూపాయలు అవసరం కాగా, 6,300 కోట్ల రూపాయలను కేటాయించడం చర్చనీయాంశమైంది. ఇక ఈ పథకాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ చెప్పలేదు. ఈ ఏడాది మాత్రం అమలు చేస్తామని చెప్పారు. అంటే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేస్తారని భావించాలి. కేంద్ర ప్రభుత్వం జూన్ లేదా జులై నెలలో విడుదల చేసే పీఎం కిసాన్ పథకం నిధులతో పాటు అన్నదాత సుఖీ భవ పథకాన్ని కూడా అమలు చేసే అవకాశాలున్నాయి. రైతులు ఇందుకోసం మరో మూడు నెలలు వెయిట్ చేయాల్సి ఉ ంటుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇక తల్లికి వందనం కార్యక్రమం ఈ ఏడాది ప్రభుత్వం అమలు చేయనుంది. మే నెల నుంచి అమలు చేస్తామని స్పష్టంగా బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అయితే ఈ పథకం కింద 9,407 కోట్ల రూపాయల నిధులను మాత్రమే కేటాయించిందంటున్నారు. దాదాపు పదమూడు నుంచి పద్నాలుగు వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని చెబుతున్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత తక్కువ స్థాయిలో నిధులు కేటాయించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయని విపక్ష నేతలు అంటున్నారు.. ఈ రెండు పథకాలను ప్రస్తుతం బడ్జెట్ లో కేటాయించిన నిధులతో అమలు చేయాలంటే ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు. ప్రధానంగా లబ్దిదారుల ఎంపికలోనే జల్లెడ పట్టే అవకాశముంది. స్పష్టమైన అర్హతలతో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉండటమే కాకుండా విద్యార్థుల హజరు కూడా తల్లికి వందనం పథకంలో తీసుకునే అవకాశముంది. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద కూడా పీఎం కిసాన్ పథకం పొందే రైతులకు మాత్రమే చెల్లించే అవకాశలున్నాయి. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే జమ చేస్తామని చెబుతుంది కాబట్టి అ






రకమైన నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. ఇక కౌలు రైతులకు కూడా ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం శుభపరిణామంగానే చూడాలి.

**మే నెల నుంచి:** మే నెల నుంచి... వచ్చే ఏడాది పాఠశాలలు ప్రారంభం కాగానే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తల్లికి వందనం పథకాన్ని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మవొడి పథకం కింద తల్లి ఖాతాలోనే నిధులను జమ చేసేవారు. అయితే చంద్రబాబు నాయుడు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులున్నా వారికి ఈ పథకం వస్తుందని కూడా చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో పదే పదే చెప్పారు. గత ప్రభుత్వం మాత్రం అమ్మఒడి ఇంటికి ఒక్కరికే ఈ పథకాన్ని అందించింది.. దీంతో పాఠశాలలు జూన్ నెల నుంచి ప్రారంభం కానున్నాయి. మే నెల నుంచి తల్లికి వందనం కింద నిధులు జమ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి వాళ్లు రేషన్ కార్డు లేదా అధార్ కార్డు ఉండాల్సి ఉంటుంది. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పడంతో ఇప్పటికే దీనిపై అధికారులు కసరత్తులు ప్రారంభించారు. హాజరు శాతం కూడా 75 శాతం పైన ఉంటేనే గత ప్రభుత్వం అమ్మఒడి పథకం నిధులు విడుదల చేసేది. దానిని ఈ ప్రభుత్వం అలాగే కొనసాగించే వీలుంది. దీంతో పాటు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికే ఈ పథకం వర్తింప చేయనున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డు తప్పనిసరి. కుటుంబంలో ప్రభుత్వ ఉ ద్యోగి ఉన్నా ఈ పథకం వర్తించదని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అయితే త్వరలోనే దీనికి సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించనుంది

**కేంద్ర నిధులతో కలిపి...:** న్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కు పెట్టుబడి సాయం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. మ్యానిఫేస్టోలో కూడా ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. మూడు విడతలుగా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. అంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆరువేల రూపాయల నిధులకు మరో పద్నాలుగు వేల రూపాయలు జత చేసి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఆరు వేల రూపాయలను మూడు విడతలుగా విడతకు రెండు వేల రూపాయల చొప్పున అందచేస్తుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకం కింద విడతకు నాలుగు వేల రూపాయలు జత చేసి ఇవ్వనుంది. అంటే కేంద్ర ప్రభుత్వం నిధులతో కలిపి ఒక విడతకు ఆరువేల, చివరి విడతకు ఎనిమిది వేల రూపాయల చొప్పున అందనున్నాయి. అయితే వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈసారి విడుదల చేసే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వేల రూపాయలు జత చేసి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. దీంతో మరో సూపర్ సిక్స్ హామీని అమలు పర్చేందుకు సిద్ధమయిందని స్పష్టమయింది



## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యనేపథ్యంలోతిమ్మాపూర్ బీజేపీ శ్రేణుల సంబరాలు

**అలుగునూర్ చౌరస్తాలో టపాసులు కాల్చి.. భారీ విజయోత్సవ వాహన ర్యాలీ చేపట్టిన తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ**

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య గెలుపొందిన సందర్భంగా మంగళవారం తిమ్మాపూర్ బీజేపీ మండల శాఖ అధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ కేంద్రం నుండి సుమారు 100 బైక్ లతో ర్యాలీ బయలుదేరిన బీజేపీ కార్యకర్తలు అల్గునూర్ లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది బీజేపీ యే అని గుర్తించిన ఉపాధ్యాయులు తపస్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలిసేలా చేశారని అన్నారు. 317 జివో రద్దు కోసం బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బండి సంజయ్ చేసిన నిరసన దీక్ష తో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు.

నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తుందని త్వరలో మూల్యం చెల్లించుకుంటుందన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించిన ఉపాధ్యాయులందరికీ బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే మల్కా కొమురయ్య గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ అనుబంద విభాగాలకు, ముఖ్యంగా తపస్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్,మధుకర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04:** దేశంలో పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్షలే ప్రధానంగా ఉన్నాయని, సృజనాత్మకత మృగ్య మయిందని యాన్యువల్ స్టేటస్ అఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (ఏఎస్ఈఆర్) వెల్లడించింది. అభ్యాసంలో, గణితంలో కనీసం ప్రాథమిక నైపుణ్యం కూడా లేదని నివేదిక విమర్శించింది. విద్యా వ్యవస్థను కోవిడ్ తీవ్రంగా దెబ్బతీసిందని, దాని నుండి ఇప్పటికీ అది కోలుకోలేదని తెలిపింది. దీర్ఘకాల లాక్‌డౌన్, డిజిటల్ అభ్యాసం.. ఈ పరిణామాలు గడచిన దశాబ్ద కాలంలో సాధించిన పురోగతిని వెనక్కి తీసికెళ్లాయని విమర్శించింది. ఏఎస్ఈఆర్ తాజా నివేదిక గత వారం విడుదలైంది. పరిస్థితి ఇప్పుడిప్పుడే కుదుటపడుతోందని, తరగతి గదుల్లో విద్యా బోధన జరుగుతోందని ఆ నివేదిక తెలిపింది. అయితే లక్ష్యం వైపు ఇప్పుడే అడుగులు పడుతున్నాయని కూడా చెప్పింది. పాఠ్యాంశాలకే పరిమితం: విద్యా బోధనలో రోజురోజుకూ సృజనాత్మకత పరిమితమవుతోంది. దేశంలోని చాలా మంది అధ్యాపకులు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితమవుతున్నారు. అసెస్‌మెంట్ల రూపకల్పనలో స్వతంత్రతను కోల్పోతున్నారు. విద్యార్థులను చదివించడం, పరీక్షలకు సంసిద్ధులను చేయడం వంటి పనులే కొనసాగుతున్నాయి తప్పించి తరగతి గదిని అవిష్కరణలు, మేధస్సుకు సానపెట్టే కేంద్రాలుగా మార్చలేకపోతున్నారు. పరీక్షలో అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పేలా ప్రతి విద్యార్థినీ తీర్చిదిద్దడమే అధ్యాపకుల పనిగా మారిపోయింది. ఉపాధ్యాయుల కొరతతో పనిభారం: మౌలిక అభ్యాస వ్యవస్థకు కీలకమైన ప్రైమరీ, ప్రీ ప్రైమరీ క్లాసులను బోధించే ఉపాధ్యాయులు తగిన సంఖ్యలో లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఒకవేళ ఉన్నా వారిలో నైపుణ్యం కొరవడుతోంది. దీనికితోడు తగినంత గౌరవం, వేతనం కూడా ఉండదు. పరిమిత వనరులతోనే విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారిలో నైపుణ్యాన్ని వృద్ధి చేస్తున్న అధ్యాపకులు లేకపోలేదు. ప్రస్తుతం దేశంలో ప్రతి 27 మంది విద్యార్థులకు ఓ ఉపాధ్యాయుడో లేదా ఉపాధ్యాయురాలో ఉన్నారు. అయితే ఇందులోనూ ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. ఉదాహరణకు బీహార్‌లో 60 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒకే అధ్యాపకుడు బోధిస్తున్నారు. కేవలం ఒకే అధ్యాపకుడితో నెట్టుకొస్తున్న (ఏకోపాధ్యాయ) పాఠశాలలు దేశంలో 1.2 లక్షలు ఉన్నాయి. దీంతో వారిపై పని భారం పెరుగుతోంది. పైగా పరిపాలనా సంబంధమైన బాధ్యతలు కూడా నెరవేర్చాల్సి వస్తోంది. చాలా మంది ఉపాధ్యాయులకు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికి సమయం కూడా దొరకడం లేదు.

విషయం ఒకటుంది. విద్యా వ్యవస్థలో భిన్నత్వం స్పష్టంగా కన్పిస్తోంది. ఉన్నత విద్యపై జరిపిన అఖిల భారత సర్వే (ఏఐఎస్‌హెచ్ఈ) తాజా నివేదిక ప్రకారం 2015-2021 మధ్యకాలంలో పాఠశాలల్లో ప్రవేశం పొందుతున్న ఎస్సీల సంఖ్య 44 శాతం, ఎస్టీల సంఖ్య 66 శాతం పెరిగింది. నేడు తరగతి గదిలో వివిధ నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులు కన్పిస్తుండడం విశేషం. వారి జీవిత అనుభవాలు కూడా సహజంగానే భిన్నంగా ఉంటాయి. అలాంటప్పుడు అనేక మంది విద్యార్థులకు వ్యక్తిగత పాఠాల ప్రణాళికలు అవసరమవుతాయి.
లోపిస్తున్న శిక్షణ, సమర్థత: నేడు అధ్యాపకులలో చాలా మందికి ప్రత్యేక శిక్షణ లేదు. అట్టడుగు వర్గాల నుండి వచ్చిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ కనబరచి వారి అవసరాలు తీర్చేందుకు కావాల్సిన వనరులూ లేవు. సాంస్కృతిక విభేదాలను సున్నితంగా పరిష్కరించే సమర్థత కూడా లేదు. ఇటీవలి సంవత్సరాలలో అనేక దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఉపాధ్యాయులు పక్షపాత ధోరణులకు అతీతులేమీ కారని అవి నిరూపించాయి. అధ్యాపకుల కోసం విద్యా కేంద్రాలు: అధ్యాపక శిక్షణా సంస్థల ఏర్పాటుకు పెట్టుబడులు పెంచాలని 2012లోనే జస్టిస్ జేఎస్ వర్మ కమిషన్ సిఫారసు చేసింది. ఉపాధ్యాయ విద్యను రూపొందించి, పర్యవేక్షించేందుకు వీలుగా జాతీయ సంస్థలను ఏర్పాటు చేయాలని కూడా సూచించింది. ఏదేమైనా అనేక మంది అధ్యాపకులు సంక్లిష్టమైన పరిస్థితులలో సైతం విధులు నిర్వర్తిస్తూనే ఉన్నారు. విధాన నిర్ణేతలు చేయాల్సింది ఏమిటంటే వారి పని పరిస్థితులను మెరుగుపరచడం. సరైన వనరులు, శిక్షణ కల్పించడం, ఎందుకంటే దేశ భవిష్యత్తుకు అధ్యాపకులే కీలకం కనుక.

బంక్ దగ్గర జాతీయ రహదారి 65 పై రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం పల్లె వెలుగు బస్సు, రోడ్డు రోలర్ ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న పల్లె వెలుగు బస్సు, రోడ్డుకు(అపోజిట్) ఎదురుగా వస్తున్న రోడ్డు రోలర్ ని ఒక్కసారిగా బలంగా ఢీ కొట్టింది. దీంతో బస్సు టైర్ పంచరై రోడ్డు పక్కన రెయిలింగ్ ని తగిలింది. బస్ ముందు ఉన్న అద్దం పూర్తిగా పగిలి పోయింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ముందు ఉన్న కుర్చీలు తగిలి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సులో ప్రయాణిస్తున్న సుమారు (60) మంది ప్రయాణికులు పెద్ద ప్రమాదం తప్పిందని ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. గాయాలైన వారిని వెంటనే సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదానికి రోడ్డు రోలర్ రోడ్డుకు ఎదురు రావడం ప్రధాన కారణమని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రవాణాశాఖ అధికారులు రోడ్డు ప్రమాదాల పై ఎప్పటికప్పుడు అవగాహనలు కల్పిస్తున్నా నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డుకు (అపోజిట్) ఎదురు రావడం వల్లనే ఈ ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా అధికారులు, జాతీయ రహదారి యాజమాన్యం రోడ్డుకు అడ్డంగా వెళుతున్న వారిని గుర్తించి అవగాహన కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పద్మశాలి మహాసభలను విజయవంతం చేయండి



**రామగుండం, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04:** స్థానిక మార్కండేయ కాలనీలోని శివాలయంలో కరపత్రంను విడుదల చేసిన పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ సభలకు అహ్వానం పలుకుతున్నట్లు చెప్పారు. ఈ సభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను అవిష్కరించారు. మంగళవారం స్థానిక మార్కండేయ కాలనీలోని శివాలయంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాయమల్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నిలయ్య, తెలంగాణ పద్మశాలి సేవా సంఘం అర్గనైజ్ సెక్రెటరీ బుర్ల లక్ష్మినారాయణ, పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెటి రాజేష్, రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ చందు పెగడ, పోపా అధ్యక్షులు వడ్డేపల్లి దినేష్, మూర్తి, , సిరిపురం నరసయ్య, గుండెటి శంకర్, అన్నల్ దాస్ శ్రీనివాస్, బొద్దుల వేణు, కన్నం ప్రభాకర్, రాజేష్, దాసరి శ్రీనివాస్, బండారి ప్రవంతి, తౌటం శాంతి, చింతల రాజేందర్, నాగేశ్వర రావు, సోడాల శ్రీను, బొడ్డుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో క్యాస్ట్ పాలిటిక్స్

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04:** తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. ముఖ్యంగా కులగణన తర్వాత క్యాస్ట్ పాలిటిక్స్ జోరందుకున్నాయి. ఓవైపు బీసీ నినాదం తెరపైకి రాగా.. మరోవైపు మున్నూరు కాపు నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు హాజరవ్వడం గమనార్హం.కాంగ్రెస్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఇంట్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నేతలు సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తీర్మానం చేశారు. అటు నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కులగణనపై పలు సందేహాలు ఉన్నాయని.. ప్రతి గ్రామంలో కులగణన వివరాలు ప్రభుత్వం ప్రదర్శిం చాలని డిమాండ్ చేశారుమున్నూరు కాపుల జనాభాను ప్రభుత్వం తక్కువ చేసి చూపెట్టిందని నేతలు అభిప్రాయపడ్డారు. అందుకు ప్రత్యేకంగా కులం తరుపున సర్వే కమిటీ వేసుకున్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను కో అపరేటివ్ సొసైటి లాగా తుతూ మంత్రంగా ఏర్పాటు చేశారని.. పూర్తిస్థాయి కార్పొరేషన్‌నుఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలని నిర్ణయించారు.మున్నూరు కాపు కార్పొరేషన్ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సమావేశంలో తీర్మాని ంచారు. కోకాపేటలో గత ప్రభుత్వం 5 ఎకరాల భూమిని మున్నూరు కాపు భవన నిర్మాణం కోసం ఇచ్చింది. అక్కడ భూమి ఉన్న నేపథ్యం లో దాన్ని సమంతరం చేసి భవన నిర్మాణం చేసుకునేందుకు వీలుగా.. నిధులు పెంచాలని నేతలు కోరారు.మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. తాజా రాజకీయాలపై చర్చించి.. పార్టీలకు అతీతంగా సంఘటితంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు.. మున్నూరు కాపుల ప్రాతినిధ్యం లేకుండా ఏ మంత్రివర్గం లేదని.. కచ్చితంగా మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మున్నూరు కాపులకు కోకాపేట్‌లో ఇచ్చిన అత్మగౌరవ భవన నిర్మాణానికి తగిన ప్రాధ్యానత ఇస్తూనే, 10 వేల కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు నేతలు. మున్నూ రు కాపు కార్పొరేషన్ అధ్వర్యంలో ప్రతి ఏడాది కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తీర్మానిం చారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు.హైదరా బాద్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. తమ సత్తా ఏంటో చూపించాలని నేతలందరూ తీర్మానం చేశారు. అ సభకు చైర్మన్ వీహెచ్, సలహదారుడిగా కేకే వ్యవహరించనున్నట్లు సమాచారం. దీనికితోడు ఉమ్మడి ఏపీలో తమ కమ్యూనిటీకి మంత్రి పదవి ఉం డదేని, ఈ ప్రభుత్వంలోనూ అవకాశం ఇవ్వాలని నేతలంతా ప్రభుత్వా న్ని కోరనున్నారు.విప్ అది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలన్నది నేతల డిమాండ్. అపై ఓ తీర్మానం కూడా చేశారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నది మరొక డిమాండ్. ప్రత్యేకంగా కులం తరపున సర్వే కమిటీ వేసినట్టు తెలుస్తోంది. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించా లన్నది కొందరు నేతల మాట. తాజా రాజకీయాలపై చర్చించిన వివిధ పార్టీల నేతలు, పార్టీలకు అతీతంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు.దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని.. ప్రభుత్వం కులానికే తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు. మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహణ కోసం మళ్లీ భేటీ కావాలని నేతలు నిర్ణయించారు. ఈ భేటీలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ పైనా చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేసి నిర్ణయం తీసుకుంటే బాగుండేదనే అభిప్రా యం వ్యక్తమైంది. రాజకీయ కుట్రలను ఛేదిస్తూ.. సంఘటితంగా కలిసి పనిచేయాలని నేతలు చర్చించుకున్నారు.మున్నూరు కాపు నేతల సమావేశం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఓరకంగా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారనే చర్చ జరుగుతోంది. తమ సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం, అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.

### ఉపాధి హామీ బకాయిలు తక్షణమే చెల్లించాలంటూ..

## ఆకులు పట్టుకొని వినూత్న నిరసన



**దేవరాపల్లి, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04:** గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని, అంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం దేవరాపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో అకులు పట్టుకొని వినూత్న రీతిలో అందోళన చేశారు. బకాయిలైనా చెల్లించండి ! తిండి అయిన పెట్టండి ! అంటూ నినాదాలు చేశారు. గత ఐదు వారాల నుండి బిల్లులు చెల్లించక పోవడంతో కూలీలు పస్తులు పడుకుంటున్నారని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు చెలించకపోవడంతో కూలీలు గ్రామాలను వదిలి వలసలు పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. కావాలనే నరేంద్ర మోడి ప్రభుత్వం కూలీలకు సకాలంలో బిల్లులు చెలించడం లేదన్నారు. గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిధులకు కోత విధించి మెటీరియల్ ఛార్జీలు పెంచేశారని తెలిపారు. దీంతో ముందుగా కాంట్రాక్టర్లకు బిల్లులు ముందు ఇచ్చి కూలీలను వెనుకపెడుతున్నారని తెలిపారు. గతంలో 20 శాతం సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చేవారని ఇప్పుడు పూర్తిగా కోత పెట్టారని తెలిపారు. మెడికల్ కిట్టులు తట్టా గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు. వెంటనే ఈసంవత్సరం సమ్మర్ ఎలవెన్సు 30 శాతం ఇవ్వాలని మెడికల్ కిట్టులు టెంట్లు తట్టా గునపాపం పారకు మంచి నీళ్ళకు డబ్బులు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందలు రోజులు పని అరు వందలు కూలీ ఇవ్వాలని ట్రావిలింగ్ ఎలవెన్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 12 న ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టి నెహ్రూ చౌకవద్ద పెద్ద ఎత్తున అందోళన చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల వార్షికోత్సవంలో పాల్గొన్న కౌశిక్ రెడ్డి..

**జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04:** మంగళవారం రోజున జమ్మికుంట పట్టణంలో ప్రైవేటు విద్యా సంస్థ 32 వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న హుజురాబాద్ శాసనసభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి,తో కలిసి పాల్గొన్న తెలంగాణ స్టేట్ మాజీ కో - అపరేటివ్ యూనియన్ చైర్మన్ %ద% మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, లతోపాటు ఈ కార్యక్రమంలో పిపిసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్, ఎంఈఓ హేమలత, జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# రాహుల్ హత్యలో తెరపైకి కొత్త పేర్లు

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04:** ఏపీలో సంచలనం సృష్టించిన, 2021లో జరిగిన పారిశ్రామికవేత్త కరణం రాహుల్ హత్య కేసులో సూత్రధారులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి అని పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కోరాడ విజయ్‌కుమార్ ఆరోపించారు. హత్య చేయించింది తలశిల రఘురామ్, వెలంపల్లి శ్రీనివాస్ అని సంచలన ఆరోపణలు చేశారు.. ఆ కేసులో తాము నిర్దోషులమని, తమను కావాలనే ఇరికించారని అన్నారు. ఆ ఇద్దరు మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డితో కలసి ఫ్యాక్టరీ నిర్మాణానికి రాహుల్ రూ.40 కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. ఈ హత్య జరగడానికి ముందు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి దగ్గర ఆ రూ.40 కోట్లు తీసుకున్నారని చెప్పారు. ఈ ఒప్పందంలో గొడవల కారణంగానే హత్య జరిగిందని పేర్కొన్నారు. హత్య డైరెక్షన్ మొత్తం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిదేనని.. పాల్గొన్నది, చేయించింది తలశిల రఘురామ్, వెల్లంపల్లి శ్రీనివాస్ అని ఆరోపించారు. ఈ సమాచారం సేకరించేందుకు తమకు చాలా సమయం పట్టిందన్నారు. ఈ హత్య చేసింది తాము కాదని నాటి సీఎం జగన్‌కు, హోంమంత్రికి వినతిపత్రాలు ఇచ్చామని గుర్తుచేశారు. హత్యలో పాల్గొన్నవారిని మీడియా ముందు ప్రవేశపెట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నాని పేర్కొన్నారు. తమ ప్రాణాలకు హాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఇన్వెస్టిగేషన్ మార్చాలని సత్యనారాయణ, విజయ్కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. రాహుల్ తండ్రి సైతం కేసును సీబీఐకి ఇవ్వాలని హైకోర్టులో రిట్ వేశారని, కేసును సీఐడీకి గానీ, సీబీఐకి గానీ ఇచ్చి పునర్విచారణకు ఆదేశించాలని కోరారు. పోలీసులు తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆ వీడియోను అనాటి మంత్రులకు పంపారని ఆరోపించారు. తాము జైలు నుంచి వచ్చేసరికి ఈ కేసులోని వాస్తవాలను వైసీపీ నేతలు మాయం చేశారని ఆరోపించారు. వైసీపీ నేతలకు, అనాటి విజయవాడ సీపీ బత్తిన శ్రీనివాసులుకు మధ్య జరిగిన ఫోన్ సంభాషణలను బయటకు తీస్తే నిజానిజాలు నిగ్గుతేలుతాయన్నారు. కేసు కోర్టు లో ఉంది కాబట్టి తాము ఎక్కువ మాట్లాడదలుచుకోలేదని, ఈ కేసులో పోలీస్ ఇన్వెస్టిగేషన్ తో పాటు ఈడీ, ఇన్కమ్ టాక్స్ కూడా ఇన్వెస్టిగేషన్ జరపాలని.. అప్పుడే రాహుల్ అతని తండ్రి అర్థిక పరిస్థితి తెలుస్తుందన్నారు. అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో తెలియాల్సిన అవసరం ఉందన్నారు.ఒంగోలు జడ్పీ కాలనీకి చెందిన కరణం రాహుల్ కెనడాలో ఎంఎస్ పూర్తిచేసి, కొన్నాళ్లు అక్కడే ఉద్యోగం చేశారు. తిరిగొచ్చి విజయవాడకు మకాం మర్చారు. గతంలో తమ కుటుంబానికి పరిచయం ఉన్న కోరాడ విజయకుమార్‌తో పాటు, బొబ్బా రాహుల్ చౌదరి, బొబ్బా వెంకటేశ్వరరావులతో కలిసి కృష్ణా జిల్లా జి.కొండూరులో జిక్సిన్ సిలిండర్స్ పేరుతో కంపెనీ ఏర్పాటుచేశారు. ఇందులో రాహుల్, కోరాడ, స్వామికిరణ్, బొబ్బా రాహుల్ చౌదరి, అతడి తండ్రి వెంకటేశ్వరరావు కలిపి రూ.36 కోట్ల పెట్టుబడి పెట్టారు. దీనికి రాహుల్ ఎండీగా ఉన్నారు. ఆ తర్వాత వ్యాపారంలో నష్టాలు వచ్చాయి. దీంతో భాగస్వాముల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే 2021 అగస్టు 18న రాహుల్ కారులో ఉన్న ఛార్జర్ వైరుతో గొంతు నులిమి హతమార్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన ఈ హత్యలో 14 మంది పాల్గొన్నారని విజయవాడ పోలీసులు తేల్చారు. ఈ కేసులో కోగంటి సత్యనారాయణ, విజయకుమార్ తోపాటు అనంత్ సత్యనారాయణ, జానీ, కోటి, బాబు, రవికాంత్ తదితరులను అరెస్ట్ చేశారు.

ఇల్లంతకుంట, యదార్థవాది ప్రతినిధి,మార్చ్ 04: కాళేశ్వరం ప్రాజెక్టులోని 11వ ప్యాకేజీలో భాగంగా రంగనాయకసాగర్ నుంచి ఇల్లంతకుంట మండలం, తంగళ్లపల్లి మండలం నరసింహులపల్లి వరకు కాలువ నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల జిల్లాలోని పెద్దలింగాపూర్‌లో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. భూ సేకరణ పూర్తయినప్పటికీ ఇంకా కాలువ నిర్మించకపోవడం పట్ల అగ్రహం వ్యక్తం చేశారు. కాలువ పనులు త్వరితగతిన చేపట్టి సాగు నీరు అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్, రామోజిపేట, చిక్కుడేవానిపల్లె, తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్, బాలమల్లుపల్లె, ఎడ్లోనికుంటలకు చెందిన రైతులు పెద్దలింగాపూర్ గ్రామసమీపంలో సోమవారం నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులోని 11వ ప్యాకేజీలో భాగంగా రంగనాయకసాగర్ నుంచి ఎల్ఎం 6 కాలువ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, భూసేకరణలో జాప్యం వల్ల పనులు నిలచిపోయాయని రైతులు

పనులు పూర్తిచేయాలని, తమకు స్పష్టమైన హామీ లభించే వరకు నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

కేటీఆర్ సూచనతో కదిలిన యంత్రాంగం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనతో రంగనాయకసాగర్ అధికారులు కదిలారు. ఈ నెల 2న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించిన అయనను రంగనాయకసాగర్ నుంచి నీళ్లు ఇప్పియ్యాలని తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల, నేరెల్ల, చిన్నలింగాపూర్, రామచంద్రాపురం, దాచారం రైతులు కోరిన విషయం తెలిసిందే. స్పందించిన కేటీఆర్ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి నీళ్లు అందించాలని సూచించారు. సోమవారం సిద్దిపేట జిల్లా జకాపూర్‌లోని రంగనాయకసాగర్ కాల్వను ఎస్ఈ రవీందర్, అధికారులు తంగళ్లపల్లి మండల రైతులతో కలిసి సందర్శించారు. రంగనాయక సాగర్ కాల్వ నుంచి జిల్లెల్ల వరకు నీటి సరఫరా చేస్తామని, కాలువలో భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్‌లో ఉన్న పరిహారం రూ.55 లక్షలు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండీ ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ,సంస్కృతం, ఉర్దూ పరీక్షలకు విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయ్యే ఈ పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యం ఐనా అనుమతించనున్నారు. మంథని లోని ప్రభుత్వ బాలికలు, బాలుర కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీ సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల సమాచారాన్ని తెలిపే క్యు అర్ కోడ్ ను హాల్ టికెట్ల పై ముద్రించారు.విద్యార్థులు సమయానికి అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. బాలికల కళాశాలలో 197 మంది, బాలుర కళాశాలలో 190 మంది, మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల నుండి 110 మంది ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన మంథని ఎంపీడీవో శశికళ

**-కూలీలకు అందుతున్న వసతులపై ఆరా**



మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంథని ఎంపీడీవో శశికళ మంగళవారం పరిశీలించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు అన్ని వసతులు కల్పించాలని ఎంపీడీవో శశికళ ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ సందర్భంగా కూలీలకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి పరిశీలించాలన్నారు. కూలీలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు అత్యవసర సమయాల్లో ఉపయోగించే మెడికల్ కిట్టు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడంతోపాటుగా నీడ సౌకర్యం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యదర్శిలు సైతంగ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకుంటూ కూలీలకు మెరుగైన కూలి అందేలాగా చర్యలు చేపట్టాలన్నారు. ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో తీసుకోవలసిన జాగ్రత్తలను కూలీలకు వివరించడంతోపాటు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యదర్శులతో రివ్యూ మీటింగ్ లో నిర్వహించడంతోపాటు గ్రామాల్లో వారికి తలెత్తుతున్న ఇబ్బందుల సైతం పరిష్కరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూలి ఎక్కువ వచ్చేలాగా పనులు చేపించాలన్నారు. ఒకరికి బదులు ఒకరు పనులు చేస్తే కూలి చెల్లించవద్దని సూచించారు. ఎవరైనా ఇలాంటి పనులకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల్లో నాణ్యతతో పాటు అవకతవకలు లేకుండా పనులు చేపట్టాలన్నారు. ప్రతి పనికి సంబంధించి కూలీ చేసిన పనిని ఏరోజుకారోజు కొలతలు తీసి వారికి వచ్చే కూలీని తెలుపాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న కూలీలు తమకు తెలుపాలని కోరారు. ఆమె వెంట ఎంపీ ఓ శేషయ్య సూరి, ఏపీవో సదానందం, టెక్నిక్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు

# కొడవటంచ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయండి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ / భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, కొడవటంచలో ఈ నెల 9 నుండి 26వ తేది వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పై రెవెన్యూ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూఎస్, సింగరేణి, ఆర్ అండ్ బి, సమాచార, దేవాదాయ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయములో ప్రత్యేక విధులు నిర్వహణకు గ్రామ సిబ్బందిని డిప్యూట్ చేసి, పారిశుద్యం, పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. దేవాలయాన్ని విద్యుద్దీ కరణ చేయడంతో పాటు పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు.దేవాలయ అవరణలో సెంట్రల్ లైటింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో దుమ్ము లేవకుండా భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు ద్వారా నీళ్లు చల్లే పనులు చేపట్టాకని తెలిపారు. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల సౌకర్యార్థం గ్రామంలోని అన్ని రహదారుల్లో వీధి లైట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే చెరువు వైపు, పార్కింగ్ స్థలాలు, భక్తుల వుండే జాతర స్థలాలలో తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేయాలన్నారు.జాతరకు వచ్చే కొడవటంచ బైపాస్, రేపాక కొడవటంచ రోడ్ మరియు గూడప్పల్లి-కొడవటంచ దారులలో అడ్డంగా ఉన్న పొదలు ముళ్ళ పొదలు తొలగించి, మొరం పోసి గుంతలు పూడ్చు పనులు పూర్తి చేయాలని సూచించారు. తాత్కాలిక బస్టాండ్ మరియు భక్తుల వాహన పార్కింగ్ స్థలాలను గుర్తించి భక్తులకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయ ఆవరణలో 06 బోర్లు ఉన్నాయని, ఇందులో 4 మాత్రమే పని చేస్తున్నాయని, మిగతా 2 బోర్లు మరమ్మతులు నిర్వహించి అందుబాటులో కి తేవాలని తెలిపారు. జాతర రోజులలో మిషన్ భగీరథ మంచినీరు సరఫరా చేయాలని, నీళ్ల ట్యాంకుల దగ్గర భక్తుల వాడిన నీరు భూమిలో ఇంకు పోయేందుకు ఇంకుడుగుంతలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.మహిళలు సౌకర్యార్థం స్నాన ఘట్టాలు వద్ద బట్టలు మార్చుకొనే గదులు మరియు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతర సమయములో ప్రత్యేక విధులు నిర్వహించుటకు రెవెన్యూ సిబ్బందిని డిప్యూట్ చేయాలని సూచించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని అనుసరించి తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.శ్రీ స్వామివారి దర్శనం నిమిత్తం క్యూలైన్ వద్ద వీఐపీలు వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం దర్శనం కల్పించుట, కళ్యాణం జరుగు రోజు తేది: 10-03-2025, బండ్లు తిరుగు రోజు 14-03-2025 (బోనములు, పెద్ద రథం, ఎడ్ల బండ్లు, ప్రభ బండ్లు, ఇతర వాహనాలు తిరుగు) సమయంలో మరియు గజవాహనముల సమయంలో ప్రశాంతంగా జరుగుటకు తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.జాతర సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పర్యవేక్షించుటకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవముల సందర్భంగా ఎటువంటి ఆటంకం కలగకుండా 24 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో ఉండు ప్రదేశాలలో లైటింగ్ కొరకు అవసరం ఉన్నచోట క్రొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల రోజులలో భక్తుల సౌకర్యార్థం అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు, వైద్య సిబ్బంది 24 గంటలు భక్తులకు అందుబాటులో ఉండే విధముగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వాటర్ ట్యాంకులు, త్రాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 108 అంబులెన్సలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూపాలపల్లి డిపోతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తుల సౌకర్యార్థం నిరంతరం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎం కు సూచించారు. గర్మిల్లపల్లి, టేకుమట్ల, చిట్యాల, చల్లగరిగ మీదగా కొడవటంచ దేవాలయమునకు వచ్చు విధంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అన్నారు. భూపాలపల్లి నుండి పరకాల వెళ్లే బస్సులు భాగిర్తిపేట మీదగా కొడవటంచ ఆలయం వరకు, రేగొండ నుండి పరకాలకు వెళ్ళే విధంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సింగరేణి కాలరీస్ నుండి స్కౌట్స్ సిబ్బంది క్యూలైన్ మెయింటెనెన్స్, భక్తులకు త్రాగునీరు సరఫరా చేయు సేవలు అందించాలని అన్నారు. కొడవటంచ గ్రామానికి వచ్చు దారిలో కొడవటంచ బైపాస్, రేపాక, చల్లగరిగ మరియు గూడప్పల్లి రహదారిలో పిచ్చి చెట్లు, ముళ్ళ కంపలు తొలగించి గుంతలు పూడ్చాలని తెలిపారు. బాగార్తిపేట నుండి కొడవటంచ దేవాలయమునకు వచ్చు రోడ్డుకు మరమ్మతులు చేయాలని సూచించారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. జాతర ప్రాంగణములో భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్డీవో రవి, డీఎస్పీ సంపత్ రావు, ఈఓ మహేష్, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వోసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**-రూ. లక్ష ఎల్వోసి పత్రం అందజేత**



మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: మంథని మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన బండి విజయ్ ప్రసాద్ అనారోగ్య వైద్య చికిత్స కు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి ఒక లక్ష ఎల్వోసి మంజూరు చేయించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అస్పత్రి సహాయకులు మంగళవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్వోసి పత్రాలను అందజేశారు.

# అభివృద్ధి పనులకు అవినీతి అంటగట్టి బదనాం చేసిండ్లు

**- గోదావరి...మానేరు నీళ్లను ఆపాలనే ఏనాడు ఆలోచన చేయలే**

**- ఓట్ల కోసం కాకుండా ప్రజానీకం కోసమే పని చేసినం**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చ్ 04: ముందు తరాల భవిష్యత్ కోసం ఆలోచన చేసిన తాము అభివృద్ధి పనులు చేస్తే వాటికి కాంగ్రెస్సోళ్లు అవినీతిని అంటగట్టి బదనాం చేసి ప్రజలకు అన్యాయం చేశారని మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను సందర్శించి చెక్‌డ్యాంలో నిలిచిన నీటిలో చేపలు పడుతున్న మత్స్యకారులను కలిసి ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై చెక్ డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఈ చెక్‌డ్యాంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆలోచనతో చెక్‌డ్యాం నిర్మిస్తే దానిపై మంథని ఎమ్మెల్యే రాద్ధాంతం చేశారన్నారు. చెక్ డ్యాంలు వేస్టు అని అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా అడవిసోమన్‌పల్లిలో చెక్ డ్యాం కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ల ప్రయోజనాలకే నిర్మించారని, సైంటిఫిక్‌గా నిర్మించలేదని రకరకాలుగా మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అయితే ఈనాడు అడవిసోమన్‌పల్లి మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంతో భూగర్బజలాలు పెరిగాయని, మత్స్యసంపదతో అనేక కుటుంబాలు ఉపాది పొందుతున్నాయని ఆయన తెలిపారు. అడవిసోమన్‌పల్లితో పాటు ఇతర గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఇక్కడ చేపలు పట్టుకుని జీవనోపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. గోదావరి, మానేరు నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలుస్తున్నా కనీసం కాలు అడ్డం పెట్టి ఆపాలని, సాగు, తాగునీరు అందించాలని చూడలేదన్నారు. ఈనాడు చెక్‌డ్యాంతో ఎంతో మంది ఉపాధి పొందుతుండగా భూగర్జజలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందన్నారు. ప్రయోజనాలపై మంత్రి ఏమని సమాధానం చెప్తాదని ఆయన ప్రశ్నించారు. దేశంలో రాష్ట్రంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ మనల్ని చీకట్లోనే ఉంచాలని చూసిందే తప్ప ఏనాడు వెలుగులు అందించాలనే ఆలోచన చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరకట్టలు



నిర్మిస్తామని, ఇంకా అనేక పనులు చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా ఒక్క పని చేయలేదని అన్నారు. అడవిసోమన్‌పల్లి అనాదిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తూ వస్తున్నా కేసీఆర్ నాయకత్వంలో ఓట్ల కోసం, కులాలు, పార్టీలు చూడకుండా ప్రజల కోసమే పని చేయాలని ఆలోచనతో ఇక్కడ చెక్‌డ్యాం నిర్మించామన్నారు. ఈ చెక్‌డ్యాం ద్వారా జరుగుతున్న ప్రయోజనాలను చూసైనా ఎమ్మెల్యేకు జ్ఞానోదయం కావాలని, ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ నియోజకవర్గంలో అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్ట వస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలుచేశారని, ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టును సైతం వినియోగంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు.

# 15 ఏళ్లలో ప్రేమ, పెళ్లి, విడాకులు

## సమంత సినీజీవితంలో ఎన్నో మలుపులు



టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. స్టార్ హీరోయిన్‌గా ఓ రేంజ్‌లో పాపులారిటీ సంపాదించుకున్న ఈ భామ ఆ తర్వాత నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకుంది. సంసారం సజావుగా సాగుతున్న సమయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి అతని నుండి విడిపోయింది. ఇక ప్రస్తుతం సింగిల్‌గా ఉంటుంది. ఇక చైతూ నుండి విడిపోయిన తర్వాత సమంతకి మయోసైటిస్ అనే వ్యాధి బయటపడింది. చాలా రోజుల పాటు ఈ వ్యాధితో బాధపడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే చివరికి ఆ వ్యాధితో ధీటుగా ఎదుర్కొని మళ్లీ సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతుంది. అయితే సమంత సినిమాల్లోకి వచ్చి 15 ఏళ్లు పూర్తయ్యాయి. 2010లో విడుదలైన ఏ మాయ చేసావే సినిమా ద్వారా సమంత అరంగేట్రం చేసింది. ఈ మూవీ ఫిబ్రవరి 26,2010న విడుదలై పెద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో సమంతతో చైతూ జంటగా నటించాడు. ఈ మూవీ సమయంలోనే వారిద్దరి మధ్య ప్రేమ పుట్టిందని టాక్. అయితే ఏ మాయ చేశావే సినిమా విడుదలై 15 ఏళ్లు కావడంతో, సమంత సినీ జర్నీ కూడా 15 ఏళ్లు పూర్తి అయింది. ఈ సినీ ప్రయాణంలో సమంత.. అల్లు అర్జున్, ఎన్టీఆర్, పవన్ , మహేష్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి అలరించిఅంది. తమిళంలో కూడా వరుస సినిమాలు చేసింది. చివరిగా సమంత తెలుగులో ఖుషి, తమిళంలో కాతువాక్కుల రెండు కాదల్ సినిమాల్లో నటించింది. ఈ సినిమాల తరువాత సమంత జీవితంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. విడాకులు, మయోసైటిస్ వ్యాధి , తండ్రి చనిపోవడం ఇలా సమంతని అనేక సమస్యలు చాలా ఇబ్బంది పెట్టాయి. ఇప్పుడిప్పుడే వాటి నుండి బయటపడుతున్న సమంత.. మా ఇంటి బంగారం అనే తెలుగు సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా ద్వారా నిర్మాతగా కూడా పరిచయం కానుంది. ఈ క్రమంలోనే సమంత సినీ రంగంలోకి వచ్చి 15 ఏళ్లు పూర్తి కావడంతో తన ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలను పంచుకుంటూ కృతజ్ఞతలు తెలిపింది. జీవితంలో ఎన్నో సవాళ్లని ఎదుర్కొన్న సమంత ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# ఆ ముద్దు జీవితాంతం గుర్తిండిపోతుంది



అక్కినేని మూడో వారసుడు నాగ చైతన్య ఈ మధ్య కాలంలో తెగ హాట్ టాపిక్ అవుతున్నాడు. పెళ్లిళ్లు, సినిమాలతో చైతూ పేరు మారుమ్రోగిపోతుంది. ముందుగా చైతూ ఏ మాయ చేశావే సినిమా సమయంలో సమంతతో ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లు మంచిగానే ఉన్న ఈ జంట 2021లో విడాకులు తీసుకున్నారు.వారి నిర్ణయం అందరిని ఆశ్చర్యపరచింది. అసలు ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఈ విడాకులు తీసుకోవడానికి గల కారణం ఏంటనేది ఇప్పటికీ ఎవరికి తెలియదు. ఇక సమంత నుండి విడిపోయిన తర్వాత కొన్నాళ్ల పాటు సింగిల్‌గా ఉన్న నాగ చైతన్య మరో టాలీవుడ్ నటి శోభిత ధూళిపాళ్లతో ప్రేమాయణం నడిపి ఆమెని పెళ్లి చేసుకున్నాడు. వీరి పెళ్లి అన్నపూర్ణ స్టూడియోలో అట్టహాసంగా జరిగింది. ఇక ఈ జంట కూడా అడపాదడపా తళుక్కున మెరుస్తూ అందరిని దృష్టిని ఆకర్షిస్తున్నారు. అయితే నాగ చైతన్యని రానా ఇంటర్వ్యూ చేసిన పాత వీడియో ఒకటి నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇందులో రానా.. చైతూని తొలి ముద్దు అనుభవం గురించి అడగగా, తాను తొమ్మిదో తరగతిలోనే మొదటి ముద్ద ఇచ్చిన విషయాన్ని బయటపెట్టారు. అప్పుడు ఇచ్చిన ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది అంటూ నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకు రావడం విశేషం. ఇక ఇదే సమయంలో ఓ అభిమాని తనతో ..సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పిందట. ఇది తనకు జీవితాంతం గుర్తుండే జ్ఞాపకం అని కూడా చైతూ అన్నారు.

# మాధురిని రక్తంవచ్చేలా ముద్దుపెట్టిన హీరో

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మాధురి దీక్షిత్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన నటనతో 1980-90ల్లో బాలీవుడ్‌ని ఓ ఊపు ఊపేసింది. దాదాపు 70కి పైగా చిత్రాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన డ్యాన్స్‌తో పాటు న టనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. అయితే 'బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్'గా పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ కెరీర్‌లో కూడా ఒక మరిచిపోలేని చేదు సంఘటన ఉంది. తన కెరీర్‌లో బిగినింగ్ టైంలో వినోద్ ఖన్నాతో చేసిన ఒక మూవీలో ఈ ఘటన జరిగింది. 1984లో "అబోధ్" సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది మాధురి దీక్షిత్. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ నటి. అయితే 1988లో బాలీవుడ్ సీనియర్ నటుడు వినోద్ ఖన్నా ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం దయావన్. 1987లో కమల్ హాసన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం నాయకన్ సినిమాకి ఇది రీమేక్‌గా తెరకెక్కింది. ఈ చిత్రంలో మాధూరి కథానాయికగా నటించగా.. ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా వినోద్ ఖాన్నా మాధూరి పెదవులు కొరకడం అప్పట్లో పెద్ద వివాదానికి దారి తీసింది. చిత్ర షూటింగ్‌లో భాగంగా.. ఆజ్ ఫిర్ తుమ్ పే ప్యార్ ఆయా హైపాట చిత్రీకరిస్తుండగా.. వినోద్ మాధురిని ముద్దు పెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ సీన్ కంప్లీట్ అయ్యి దర్శకుడు కట్ చెప్పిన అనంతరం కూడా వినోద్ మాధూరిని ముద్దు పెట్టుకోవడం ఆపకపోగా.. ఆమె పెదవి కొరకడంతో రక్తం కారి ఆమె ఏడ్చినట్లు నివేదికలు తెలిపాయి. దీంతో షూటింగ్ అనంతరం మాధురికి వినోద్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.



# సిరాజ్‌తో డేటింగ్‌పై నోరువిప్పిన బిగ్‌బాస్ బ్యూటీ



ఇండియన్ స్టార్ క్రికెటర్‌లు, బాలీవుడ్ హీరోయిన్‌ల మధ్య డేటింగ్ వార్తలు రావడం సహజమే అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు క్రీడ ప్రముఖులు సినీ నటుల మధ్య వార్తలు రాగా.. అందులో కొన్ని నిజం కూడా అయ్యాయి. అయితే తాజాగా స్టార్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌తో బిగ్‌బాస్ 13 ఫేమ్ నటి మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. దీనికి ముఖ్య కారణం సిరాజ్, మహిరాలు ఇన్‌స్టాగ్రామ్ ఒకరినొకరు ఫాలో అవ్వడమే. అయితే ఈ ఫాలోయింగ్ లైక్‌ల వరకు వెళ్లడంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారా అని గాసిప్స్ స్టార్ట్ అయ్యాయి. అయితే ఈ పుకార్లపై తాజాగా స్పందించింది మహిరా శర్మ. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నేను ఎవరినీ డేట్ చేయడం లేదు. సిరాజ్‌తో డేటింగ్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదు. పబ్లిక్ ఫిగర్‌గా ఇలాంటి పుకార్లను ఎదుర్కోవడం సర్వసాధారణం. అభిమానులు తమకు నచ్చిన విధంగా ఎవరితోనైనా లింక్‌లు పెడుతారు. ఇంతకుముందు బిగ్ బాస్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటివి జరిగాయంటూ మహిరా చెప్పుకోచ్చింది.

# ఒకేసారి 500 మందితో హృతిక్, ఎన్‌టీఆర్ డ్యాన్స్



దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా సినిమాలోని పాట కోసమే ఏకంగా 500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దింపినట్లు వార్తలు వస్తున్నాయి. 500 మంది డ్యాన్సర్లతో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్‌లు ఏ రేంజ్‌లో ఊగిపోతాయో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ మధ్య వచ్చే ఈ డ్యాన్స్‌లో మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త గీతాన్ని తీర్చిదిద్దుతుంది చిత్రబృందం. యష్‌రాజ్ స్టూడియోలో ప్రస్తుతం ఈ డ్యాన్స్ షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.